

పెండింగ్ రెమ్యూనరేషన్ ఇవ్వాలి

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 9: పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనానికి సంబంధించిన పెండింగ్ రెమ్యూనరేషన్ ఇవ్వాలని టీఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖాజా మన్సూర్ అలీ, చింతపల్లి అశోక్‌రావు ఒక ప్రకటనలో కోరారు. స్పెషల్ అసిస్టెంట్లకు రెమ్యూనరేషన్ పెంచాలని, ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఘనంగా ఉగాది

ఆలయాల్లో ప్రత్యేక పూజలు... పంచాంగ పఠనాలు

కరీంనగర్ కల్చరల్, ఏప్రిల్ 9: క్రోధినామ సంవత్సర ఉగాది వేడుకలను జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో పంచాంగ పఠనాలు, ఉగాది పచ్చడి స్వీకరణలు, కవిసమ్మేళనాలు నిర్వహించారు. భక్తులు ఆలయాలను దర్శించి ఇంటిల్లిపాది చల్లగా ఉండాలని కోరుకున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలసి భోజనాలు, ఉగాది పచ్చడి స్వీకరణలు, కబుర్లు కాలక్షేపాలతో గడిపారు. ఆలయాల్లో, కూడళ్లలో, సామాజిక, ప్రచార, ప్రసార మాధ్యమాల ద్వారా పంచాంగ శ్రవణం చేసి తమ భవిష్యత్ గురించి తెలుసుకున్నారు. అర్చకులు, పురోహితులను ఇళ్లకు ఆహ్వానించుకొని పంచాంగం చెప్పించుకున్నారు. వేడుకల్లో, ఆలయాల్లో జనం సందడి కనిపించింది. యజ్ఞవరాహక్షేత్రంలో ఉగాది ఆస్థానం, కాండూరి వేంకటేశ్వర్లుచే పంచాంగ పఠనం జరిగింది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో రెవెన్యూ గార్డెన్‌లో ఆర్ఎస్ఎస్ ఆద్య సర్ సంఘ్ చాలక్ డాక్టర్ హెగ్డేవార్ జయంతిని నిర్వహించారు. పంచాంగ పఠనంతోపాటు శ్రీనిధి చిట్స్ ఎండీ హనుమాండ్ల రాజిరెడ్డి, ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యవాహ కాచం రమేశ్, నగర సంఘ చాలక్ హనుమాండ్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. చైతన్యపురి మహాశక్తి ఆలయంలో అభిషేకం, ఉగాది పచ్చడి వితరణ, పంచాంగ పఠనం జరిగింది. కార్యక్రమంలో బీజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ వేడుకల్లో పాల్గొని ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్ ఆధ్వర్యంలో బస్టాండ్‌లో ఉగాది పచ్చడి వితరణ చేశారు. గాంధీరోడ్ వైశ్యభవన్‌లో మంగళం పల్లి శ్రీనివాసశర్మ పంచాంగ పఠనం చేయగా చిదుర సురేశ్, పెద్ది విద్యాసాగర్, ఎం రమేశ్, ఎన్ చంద్రశేఖర్, సభ్యులు పాల్గొన్నారు. అశోక్‌నగర్ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో పారువెల్ల ఫణిశర్మ పంచాంగ పఠనం చేయగా ఆలయ అధ్యక్ష కార్యదర్శ, కోశాధికారులు చిట్టుమల్ల శ్రీనివాస్, కాచం రాజేశ్వర్, బొల్లం శ్రీనివాస్, సంకష్టి కన్వీనర్ రాచమల్ల భద్రయ్య, డైరెక్టర్లు పాల్గొన్నారు. మార్కెట్ రోడ్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కల్యాణశర్మ పంచాంగ పఠనం చేయగా వంశపారంపర్య ధర్మ కర్తలు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్, ఈవో ఉడుతల వెంకన్న, సిబ్బంది మహేందర్, సురేందర్, సన్నిహిత పాల్గొన్నారు. మంకమ్మతోట వేంకటేశ్వరా లయంలో వీచర నరసింహా చార్యులు పంచాంగ పఠనం చేయగా వంశపారంపర్య ధర్మకర్త పిట్టల శ్రీనివాస్, ఈవో నాగారపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యానగర్ లక్ష్మీవేంకటేశ్వ రాలయంలో పవన కుమారాచార్యులు పంచాంగ పఠనం చేశారు. అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరాం భద్రయ్య, గుడిపాటి శంకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మడతల మీరయ్య, సింగిరెడ్డి రాంరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు. వావిలాలపల్లి రామాల యంలో సత్యనారాయణాచార్యులు పంచాంగ పఠనం చేయగా ఆలయ కమిటీ అధ్యక్షుడు మేచినేని అశోక్‌రావు, సభ్యులు పాల్గొన్నారు. సప్తగిరి కాలని కోదండ రామాలయంలో రంగాచార్యులు పంచాంగ పఠనం చేయగా అర్చకుడు రామాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పాతబజార్ గౌరీశంకరాలయంలో పురాణం మహేశ్వరశర్మ పంచాంగ పఠనం చేయగా వంశపారంపర్య ధర్మకర్త ప్రొద్దుటూరి శ్రీనివాస్, ఈవో ఉడుతల వెంకన్న పాల్గొన్నారు. భగత్‌నగర్ జడ్పీ క్వార్టర్స్ ఆవరణలోని వేంకటేశ్వరాలయంలో నవీన్‌కుమార్ పంచాంగ పఠనం చేయగా ఈఓ కొన్న కాంతారెడ్డి పాల్గొన్నారు. సాయినగర్ విజయగణపతి సాయిబాబా ఆలయంలో చైర్మన్ ఆయిందాల లక్ష్మయ్య, ధర్మకర్తలు చిట్టుమల్ల కొండయ్య, నలువాల ప్రకాశ్, సిబ్బంది పిట్టల అంజయ్య, గుడికాడి శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రకాశంగంజ్ వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో మంగళంపల్లి వేణుగోపాలశర్మ పంచాంగ పఠనం చేశారు. అశోక్‌నగర్ మళయాళ సద్గురు గీతామందిరంలో విష్ణుమూర్తిశర్మ పంచాంగ పఠనం చేశారు. బండ సత్యం, గుండ రాధాకిషన్, కొండ శివలింగం, బొడ్ల లక్ష్మీనారాయణ, పద్మ, మణమ్మ, రాధారాణి, సత్యవతి, చంద్రకళ పాల్గొన్నారు. మంకమ్మతోట రమాసత్యనారాయణస్వామి ఆలయంలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి హరిశంకర్ పాల్గొన్నారు. జ్యోతినగర్ హనుమాన్ సంతోషిమాత ఆలయంలో రాజేశ్వరశర్మ పంచాంగ పఠనం చేశారు. కార్యక్రమంలో ఈవో నాగుల అనిల్‌కుమార్ పాల్గొన్నారు.



మహాశక్తి ఆలయంలో భక్తులు



మహాశక్తి దేవాలయంలో పంచాంగ శ్రవణం చేస్తున్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్, నాయకులు



శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, నాయకులు, ఆలయ ధర్మకర్తలు

● వేంకటేశ్వరాలయంలో మంత్రి 'పొన్నం'..

క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకల్లో భాగంగా మంగళవారం నగరంలోని మార్కెట్‌రోడ్ వేంకటేశ్వరాలయంలో శ్రీవారి సేవలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అంతకుముందు స్వామివారిని దర్శించుకొని పూజలు జరిపారు. అనంతరం పంచాంగ శ్రవణం చేశారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

కోచ్‌లకు గౌరవ వేతనం అందేనా..?

● 11 నెలలు గడుస్తున్నా అందని వైనం

కరీంనగర్ స్పోర్ట్స్, ఏప్రిల్ 9: కరీంనగర్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గత సంవత్సరం మే నెలలో నిర్వహించిన వేసవి క్రీడా శిబిరాలలో విధులు నిర్వర్తించిన కోచ్‌ల గౌరవ వేతనం ఇంత వరకు అంద లేదు. 2022లో నిర్వహించన వేసవి క్రీడా శిబిరా లకు సంబంధించన గౌరవ వేతనాన్ని ఏడు నెలల తరువాత చెల్లించారు. 2023కు సంబందించన గౌరవ వేతనాన్ని ఇంతవరకు చెల్లించ లేదు. మే నెలలో వేసవి క్రీడా శిబిరాలను నిర్వహించాల్సి ఉంటుంది.

● ఐదు సంవత్సరాలుగా నిర్వహణ

ఐదు సంవత్సరాలుగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం దాదాపు మూడువేల మంది చిన్నా రులు ఈ శిక్షణ శిబిరాలకు హాజరవుతున్నారు. గత సంవత్సరం 30 క్రీడాంశాల్లో 74 మంది కోచ్‌లు శిక్షణను అందించారు. వీరికి గౌరవ వేతనం కింద ఎనిమిది వేల రూపాయలు చెల్లించాలని నగర పాలక సంస్థ నిర్ణయించింది. 11 నెలలు గడిచినా పట్టించుకోక పోవడంతో శిక్షణ అందించిన కోచ్‌లు గౌరవ వేతనం కోసం ఎదురు చూస్తున్నారు. క్రీడా సామగ్రికి, చిన్నారుల అల్పాహారానికి సంబంధి చిన బిల్లులను నగరపాలక సంస్థ పూర్తిగా చెల్లించిందని, గౌరవ వేతనాన్ని మాత్రం నిలిపివేసిందని కోచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 2017లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ప్రారంభించారు. మొదట 20 క్రీడాంశాల్లో 40 మంది కోచ్‌లు శిక్షణ ఇవ్వగా, దాదాపు 1500 మంది చిన్నారులు ఈ క్రీడా శిబిరాలకు హాజరయ్యారు. మొదట్లో కోచ్‌లకు గౌరవ వేతనాన్ని, సక్రమంగానే అందించినా నగరపాలక సంస్థ మూడు సంవత్స రాలుగా ఈ వేతనాన్ని సక్రమంగా అందించడం లేదు. 2022 సంవత్సరంలో కోచ్‌లకు ఎనిమిది వేల రూపాయల గౌరవ వేతనాన్ని ఇస్తామని తెలిపిన నగరపాలక సంస్థ అధికారులు ఏడు నెలల తరువాత ఐదు వేలు ఇచ్చి చేతులు దులుపు ఇచ్చి ముగించారు. గత సంవత్సరం రూ. 8000 అందిస్తామని ప్రకటించినప్పటికి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా అందించకపోవడంతో కోచ్‌లు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.



వేసవి క్రీడా శిబిరాలకు హాజరైన చిన్నారులు(ఫైల్)

● ప్రోత్సహకాలు ఏవి?

వేసవి క్రీడా శిక్షణ విబిరాల్లో విశేష ప్రతిభ చాటిన క్రీడాకారులకు భవిష్యత్‌లో నిర్వహించే రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యేలా ప్రోత్సాహకం అందిస్తామని తెలిపిన నగరపాలక సంస్థ ఇంతవరకు ఎలాంటి ప్రోత్సాహకాలను అందించలేదు. రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు ఖర్చులను, ట్రాక్ సూట్స్‌ను అందిస్తామని నగరపాలక సంస్థ హామీ ఇచ్చింది. ఐదు సంవత్సరాలుగా ఒక్క క్రీడాకారుడికి ప్రోత్సాహకం అందించిన సందర్భాలు లేవు.

● ఈసారి వేసవి క్రీడా శిబిరాలు జరిగేనా?

నగరపాకల సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ఈ సంవత్సరం నిర్వహిస్తుందా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. వేసవిలో శిక్షణ శిబిరాలను నిర్వహించాలంటే ఏప్రిల్ నెలలోనే వివిధ క్రీడాంశాల్లో శిబిరాల నిర్వహణకు సంబంధించిన శిక్షకుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వా నించాలి. ఇంటర్, పదవ తరగతి విద్యార్థుల పరీక్షలు ముగియడంతో వారి నుంచి దరఖా స్తులను నగరపాలక సంస్థ ఆహానించాల్సి ఉం టుంది. ఆ ప్రక్రియ ఇంతవరకు చేపట్టక పోవడంతో ఈ సారి వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ఉంటాయా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది.

ఎంపీ అభ్యర్థిపై అధిష్ఠానందే తుది నిర్ణయం..

● మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ అర్బన్, ఏప్రిల్ 9: కాంగ్రెస్ కరీంనగర్ ఎంపీ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిపై అధిష్ఠానందే తుది నిర్ణయమని, ఎవరిని అభ్యర్థిగా ప్రకటించినా ఐకమత్యంగా పనిచేసి గెలిపించుకుంటామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం రాత్రి కరీంనగర్ వేంకటేశ్వర ఆలయంలో పంచాంగ శ్రవణం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలుగు ప్రజలందరికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేస్తుందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా మొదట్లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పోటీ చేస్తారని అనుకున్నామని, ఆయన నిజామాబాద్‌కు వెళ్లిన కారణంగా ఎంపీ అభ్యర్థి ఎంపికలో కొంత జాప్యం జరిగిందన్నారు. మారుతున్న సమీకరణాలు, సామాజిక అంశాలన్ని పరిగణలోకి తీసుకుని త్వరలోనే అభ్యర్థిని అధిష్ఠానం ప్రకటించనున్నట్లు మంత్రి తెలిపారు. త్వరలోనే ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తామన్నారు. ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ ఏనాడూ ప్రజల సమస్యలు పట్టించు కోలేదని, ప్రజలను కలవలేదన్నారు. నేత కార్మికుల సమస్యలను ఏనాడు పట్టించుకోని బండి సంజయ్ ఇప్పుడు వారితో రాజకీయాలు చేస్తున్నాడని విమర్శిం చారు. గతంలో ఏనాడు సమస్యలు పట్టించుకోని సంజయ్ శవరాజకీయాలు చేస్తున్నాడన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్‌లకంటే 10 శాతం ఎక్కువగానే నేత కార్మికులకు పని కల్పించేలా వర్క్ ఆర్డర్ ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 17 మంది ఎంపీలను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి అన్నారు. బతుకమ్మ చీరల కంటే ఎక్కువ ఆదాయం వచ్చేలా నేతన్నలకు పని కల్పిస్తామన్నారు. చేనేత కార్మికుల సంక్షే మం కోసం ఇప్పటి వరకు ఏ కార్యక్రమమైనా కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకుం దన్నారు. చేనేతపై 12 శాతం జీఎస్టీ వేసిన చరిత్ర బీజేపీదేనని, ఆ రోజే సిరిసిల్లకు బ్లాక్ డే అని చెప్పామన్నారు. సిరిసిల్లకు వచ్చిన టెక్స్‌టైల్ జోన్‌ను వరంగల్‌కు తీసుకువెళ్లారని మంత్రి విమర్శించారు. సిరిసిల్లకు టెక్స్‌టైల్ జోన్‌ను తీసుకురావడంలో ఎంపీ బండి సంజయ్ విఫలమయ్యారని అన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్



ఇల్లందకుంటలో బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆలయ ఈవో సుధాకర్, అర్చకులు

బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ఇల్లందకుంట, ఏప్రిల్ 9: మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో ఈ నెల 15 నుంచి 27 వరకు జరిగే బ్రహ్మోత్సవాల కర పత్రాలను ఆలయ కార్యనిర్వాహణాధికారి కందుల సుధాకర్ మంగళవారం ఆవిష్కరించారు. ప్రచార రథాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో రథాల ద్వారా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండాఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఉగాది పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్ర .దాన అర్చకుడు శేషం రామాచార్యులు, వంశీధరాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఊపందుకున్న వరి కోతలు

- వాతావరణ మార్పులతో రైతుల ఆందోళన
- ధాన్యంతో నిండిన కొనుగోలు కేంద్రాలు

హుజూరాబాద్/గంగాధర, ఏప్రిల్ 9: జిల్లా వ్యాప్తంగా వరికోతలు ఊపందుకున్నాయి. మూడు రోజులుగా వాతావరణంలో మార్పులు రావడంతో అకాల వర్షాలు పడుతాయనే ఉద్దేశ్యంతో రైతులు హార్వేస్టర్లతో కోతలు ప్రారంభించారు. ఈ వానకాలంలో ఒకేసారి భారీ వర్షం కురిసింది. దీంతో చెరువులు, కుంటలు మత్తళ్లు పడ్డాయి. ఆ తర్వాత వరుణుడు ముఖం చాటేశాడు. యాసంగిలో పూర్తిస్థాయిలో రైతులు వరినాట్లు వేయలేదు. హుజూరా బాద్ డివిజన్‌లో ప్రతి ఏటా సుమారు 80వేల ఎకరాల వరకు వరినాట్లు వేస్తారు. రైతులు పెట్టుబడులు పెట్టి నానా అవస్థలు పడి పంటలు పండుతాయనే ఉద్దేశ్యంతో భారీగా పెట్టుబడులు పెట్టారు. ఎస్సారెస్పీ ఆయకట్టు నీళ్ల వారబందీ ప్రకారం రాకపోవడంతో చివరి ఆయకట్టు వరకు నీళ్ల వెళ్లలేదు. ఫలితంగా రైతుల వేసిన పంటలు పొట్ట దశలో ఎండిపోయాయి. మెట్ట ప్రాంతంలోని రైతులు సాగునీళ్ల కోసం అరిగోస పడ్డారు. వ్యవసాయ బావుల్లో ఫిబ్రవరి మొదటి వారంలోనే భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. కొంత మంది రైతులు వ్యవసాయ బావుల్లో పూడికను తొలగించారు. మరికొంత మంది రైతులు కొత్తగా బోర్లు వేశారు. అయినా నీళ్ల సరిపోక సగం పంటలే చేతికందాయి. ఇప్పుడిప్పుడే వరి కోతలు నూర్పిడి చేస్తుండగా, కొనుగోలు కేంద్రాలు నామమాత్రంగా ప్రారంభించారు. డివిజన్‌లో సుమారు 150 వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా, అందులో 10 శాతం కేంద్రాలనే ప్రారంభించారు. రైతులు కోసిన వరిధాన్యాన్ని ఆరబోసి విక్రయించడానికి సిద్ధంగా ఉన్నారు. కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్తే గోనె సంచులు రాలేదని సమాధానం చెబుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బోర్నపల్లిలో వరి కోస్తున్న హార్వేస్టర్

● గత ఏడాది ఇదే నెలలో వడగళ్ల వాన

మరో వైపు వాతావరణ మార్పులతో రైతుల్లో ఆందోళన మొదలైంది. ధాన్యంతో కొనుగోలు కేంద్రాలు నిండిపోతున్నాయి. రెండు రోజులుగా వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులతో అక్కడక్కడ జల్లులు కురుస్తుండడంతో పంటనష్టం జరగుతదేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో వైపుకేంద్రాల్లో అమ్మకానికి పోసిన ధాన్యం తడవకుండా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గత ఏడాది ఇదే నెల 18 నుంచి ఐదు రోజులు వడగళ్ల వర్షం కురసి రైతును కొలుకోలేని దిబ్బతీసింది. తిరిగి ఈ యేడాది ఇదే సమయంలో మబ్బులు పడి జల్లులు కురుస్తుండగా చేతి కొచ్చిన పంట గింజరాలి నష్టం జరుగుతదేమోనని పొలాలు ఆరకముందే మిషన్లతో కోయిస్తున్నారు.


● కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కరువు

ఐదు రోజులు క్రితం గంగాధర మండలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా ధాన్యంతో నిండిపోయాయి. కేంద్రాలు ప్రారంభించన అధికారులు సౌకర్యాలు మాత్రం కల్పించడంలేదు. కేంద్రాల్లో రైతులకు సరిపడా టార్పాలిన్లు అందించాలని జిల్లా అధికారులు ఆదేశించినా క్షేత్రస్థాయి సిబ్బంది స్పందించడం లేదు. కేంద్రాలు ప్రారంభమైన ఇప్పటికి గోనేసంచులు లేవు, తూకం వేయడానికి హమాలీలు లేరు. అధికారులు కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచి తూకం ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.



లక్ష్మిదేవిపల్లి కొనుగోలు కేంద్రంలో నిండిన ధాన్యం కుప్పలు

SUMMER FAMILY ENTERTAINER **నేడే చూడండి**



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30 | SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30 | SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.30,9.30 | SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.15,2.30,6.00,9.30
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

శ్రీరాములు 70 - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30 | సుదర్శన్ 70ఎంఎం - బాలానగర్ 11.15,2.15,6.15,9.15 | శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ADVENTUROUS BLOCKBUSTER **నేడే చూడండి**



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
MYTHRI THEATRES జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

రాజధాని 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | ఇంద్ర పద్మావతి 70 - కాచిగూడ 9.15 pm
సినీటౌన్ ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,9.15 | అంజలి 70 ఎ/సి - సికింద్రాబాద్, కుమార్ 70 ఎ/సి - కాచిగూడ

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
SVC జెమిని 70ఎంఎం - మంచిర్యాల

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట

SHIVA SAI FILMS 9030161717

విజయవంతమైన 2వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30 | విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 | కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

A NEW AGE CRIME COMEDY **నేడే చూడండి**



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS RELEASE

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

ఏ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్

GLOBAL CINEMAS RELEASE

ఆలయాల్లో ఘనంగా ఉగాది వేడుకలు


వేములవాడలో పంచాంగ శ్రవణం చేస్తున్న చంద్రగిరి శరత్‌శర్మ


వేములవాడలో హంస వాహనంపై విహరిస్తున్న స్వామి వారు


కొండగట్టులో పంచాంగ శ్రవణం

వేములవాడ, ఏప్రిల్ 9: వేములవాడ శ్రీరాజరాజేశ్వర క్షేత్రంలో శ్రీ క్రోధి నామసంవత్సర ఉగాది పర్వదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ నేతృత్వంలో అర్చకులు, వేదపండితులు ఉదయం శ్రీరాజరాజేశ్వరస్వామివారికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. శ్రీరాజరాజేశ్వరీదేవీ అమ్మవారికి చతుష్షష్టి పూజలు, శ్రీలక్ష్మి గణపతిస్వామివారికి అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీస్వామివారి కల్యాణ మంటపంలో పంచాంగ పూజ నిర్వహించి భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. సాయంత్రం ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణం కార్యక్రమంలో భాగంగా శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగాన్ని ఆలయ ఉప ప్రధాన అర్చకుడు చంద్రగిరి శతరశర్మ పఠించారు. అనంతరం పంచాంగం ప్రతులను పట్టణ పుర ప్రముఖులకు, భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులను ఆలయ సూపరింటెండెంట్ బి తిరుపతిరావు సన్మానించారు.

శ్రీరామ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

వేములవాడ శ్రీరాజరాజేశ్వర క్షేత్రంలో శ్రీరామ నవరాత్రి ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉగాది పర్వదినం నుంచి శ్రీరామనవమి వరకు జరిగే ఈ ఉత్సవాలలో భాగంగా తొలి రోజు ఉదయం ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ నేతృత్వంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, వైష్ణవ అర్చకులు శ్రీసీతారామ చంద్ర స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. ఉత్సవాల ప్రారంభానికి ముందు ఆలయ అర్చకులకు వరుణి అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 17వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు ఈ ఉత్సవాలు కొనసాగుతాయని, ఉత్సవాల చివరి రోజున శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహిస్తామని ఆలయ అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా, ఉగాది పర్వదినం సందర్భంగా వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని స్థానిక శాసనసభ్యుడు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ తదితరులు దర్శించుకున్నారు.

హంస వాహనంపై స్వామివారల విహారం

ఉగాది పర్వదినం సందర్భంగా వేములవాడ క్షేత్రంలో శ్రీపార్వతీ రాజరాజేశ్వరస్వామి, శ్రీలక్ష్మీ అనంతపద్మనాభ స్వామివారలు హంస వాహనంపై విహరించారు. శ్రీరాజరాజేశ్వరస్వామి వారి దేవస్థానంలో ప్రారంభమైన శ్రీరామ నవరాత్రి ఉత్సవాల తొలిరోజు కార్యక్రమాలలో భాగంగా మంగళవారం రాత్రి శ్రీస్వామివారల ఉత్సవ విగ్రహాలను హంస వాహనంపై ఉంచి ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణ వీధుల మీదుగా శోభాయాత్ర నిర్వహించారు.

కొండగట్టులో పంచాంగ శ్రవణం

మల్యాల: కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధిలో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఉగాది సందర్భంగా బుధవారం శ్రీస్వామి వారికి చందనలంకారం, అభిషేకాలను ఆలయ అర్చకులు, వేదపండితులు నిర్వహించారు. ఆలయ అధికారులు దేవస్థానం తరపున పట్టు వస్త్రాలను సమర్పించారు. వెంకటేశ్వర స్వామికి పంచామృత అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, రుద్రాభిషేకం నిర్వహించారు. ప్రత్యేక వేదికపై ఆలయ ప్రధానర్చకులు జితేంద్రప్రసాద్ పంచాంగ శ్రవణం చేయగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. అనంతరం నివేధన కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో వైరాగ్యం అంజయ్య, ఆలయ స్థానాచార్యులు కపీందర్, ప్రధాన అర్చకులు రామకృష్ణ, రఘు, ఉపప్రధానర్చకులు చిరంజీవి, మారుతీ, ఆలయ పర్యవేక్షకులు సునీల్, శ్రీనివాస్ శర్మ, రాజేశ్వర్‌రావు, సంపత్ ఆలయ అర్చకులు, ఆగమ పాఠశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

ధర్మపురిలో...

ధర్మపురి: ఉగాది పర్వదినం పురస్కరించుకుని ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవాలయం ఆవరణలో గల శేషప్ప కళా వేదికపై మంగళవారం సాయంత్రం నూతన శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సాయంత్రం వేళలో మంగళ వాయిద్యాలు వెంట రాగా ఆలయం నుంచి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి (యోగ, ఉగ్ర)వారల ఉత్సవ మూర్తులను శేషప్ప కళా వేదికపై తీసుక వచ్చారు. ఈ సందర్భంగా ప్రముఖ జ్యోతిష్య పండితులు బుగ్గారపు రాజేంద్రప్రసాద్‌శర్మ నూతన శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగం పఠించారు. జ్యోతిష్య పండితులు బుగ్గారపు రాజేంద్రప్రసాద్ శర్మను ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, ఆలయ ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ జక్కు రవీందర్, టీపీసీసీ సభ్యులు సంగనభట్ల దినేష్, ఆర్యవైశ్య మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు జక్కు పద్మ, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఉగాది పురస్కరించుకుని ధర్మపురి క్షేత్రంలోని శేషప్ప కళావేదికపై మంగళవారం రాత్రి ఐదు గురు పండిత, కళాకారులను ఆలయం పక్షాన ఘనంగా సత్కరించారు. కళాకారులు కొరిడె నరహరిశర్మ(పురాణం), కొరిడె శంకర్‌శర్మ (సంగీతం), గుండి రాంకుమార్ (సాహిత్యం), గోలి శ్రీలత (సాహిత్యం), బుగ్గారపు రాజేంద్రప్రసాద్‌శర్మ (పంచాగం)లను సత్కరించారు.


ధర్మపురిలో శేషప్ప కళావేదికపై స్వామి వారలకు పూజలు


ధర్మపురిలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

దుర్శేడ్ రైస్‌మిల్‌పై టాస్క్‌ఫోర్స్ దాడులు

● 405 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత, కేసు నమోదు

కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 9 : పేదలకు ప్రభుత్వం ఉచితంగా పంపణీ చేస్తున్న రేషన్ బియ్యం అక్రమంగా రైస్‌మిల్‌కు తరలించారనే సమాచారంతో కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం అర్ధరాత్రి దాడులు నిర్వహించి పట్టుకున్నారు. కరీంనగర్ రూరల్ పోలీసుల వివరాల ప్రకారం.. కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ గ్రామంలోని వెంకటేశ్వర మినీ రైస్‌మిల్‌లో సోమవారం అర్ధరాత్రి టాస్క్‌ఫోర్స్, స్పెషల్‌బ్రాంచి, రూరల్ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించగా 810 బస్తాలలో 405 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ పట్టుబడ్డాయి. ఈ బియ్యం కరీంనగర్ రూరల్ మండలం గోపాల్‌పూర్‌కు చెందిన రేషన్ డీలర్ బెజ్జంకి అంజయ్యవిగా వెల్లడైంది. సదరు రేషన్ డీలర్ గోదాం నుంచి వచ్చిన పీడీఎస్ బియ్యంను ఎక్కువ ధరకు విక్రంచేందుకు దుర్శేడ్ గ్రామంలోని వెంకటేశ్వర మినీ రైస్‌మిల్ యజమాని


రైస్‌మిల్‌లో పట్టుబడిన పీడీఎస్ బియ్యం

మొగసాల సంతోష్‌రెడ్డికి విక్రయించాడు. 810 బియ్యం బస్తాలను గోపాల్‌పూర్‌కు చెందిన టాటా ఇంట్రా ట్రాలీ ఆటో యజమాని, డ్రైవర్ అయిన ఊరడి మధు రైస్‌మిల్‌కు చేరవేశాడు. పీడీఎస్ బియ్యం అక్రమంగా రైస్‌మిల్‌కు విక్రయించిన గోపాల్‌పూర్ రేషన్ డీలర్ బెజ్జంకి అంజయ్య, రైస్ మిల్ యజమాని మొగసాల సంతోష్‌రెడ్డి, ఆటో యజమాని, డ్రైవర్ ఊరడి మధులపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని పోలీసులు తెలిపారు. 810 బియ్యం రేషన్ బస్తాలు, ట్రాలీ ఆటోను సీజ్ చేశామని పోలీసులు తెలిపారు. ప్రభుత్వం నుంచి ధాన్యం సేకరించిన రైస్‌మిల్లర్లు కొందరు తిరిగి ఎఫ్‌సీఐకి కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) ఇవ్వలేదని, ఎఫ్‌సీఐకి ఇవ్వాల్సిన సీఎంఆర్ కోసమే పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్ చేసి ఇచ్చేందుకు ప్రయత్నంలో భాగంగా పీడీఎస్ రైస్‌ను అక్రమంగా రైస్‌మిల్‌కు తరలించారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే పోలీసులకు అందిన సమాచారంతో తనిఖీలు నిర్వహించారు.

వర్కర్ టూ ఓనర్ పథకాన్ని కొనసాగించాలి

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్

భగత్‌నగర్, ఏప్రిల్ 9: నేతన్న కోసం వర్కర్ టూ ఓనర్ పథకాన్ని కొనసాగించాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్మికుడిని ఆసామిని చేయాలనే సంకల్పంతో గత ప్రభుత్వం రూ.370 కోట్ల వ్యయంతో ప్రవేశపెట్టిన వర్కర్ టూ ఓనర్ పథకాన్ని కొనసాగించడంతోపాటు, సంక్షోభాన్ని నివారించాలన్నారు. నేతన్నల పోరాట ఫలితంగానే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకోవడానికి రాష్ట్రప్రభుత్వం ముందుకు రావడం సంతోషకరమన్నారు. నేతన్నలకు అండగా నిలిచిన బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు అభినందనలన్నారు. నాలుగు నెలలుగా వివిధ రూపాల్లో ఆందోళనలు, భిక్షాటన వంటి కార్యక్రమాల ద్వారా నేతన్నల దుస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో పాటు ప్రభుత్వం దిగివచ్చిందన్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన 270 కోట్ల రూపాయలను విడుదల చేయాలన్నారు. విద్యుత్ బిల్లులపై సబ్సిడీ, పది శాతం యార్న్ సబ్సిడీ వెంటనే అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేతన్నలకు ఇచ్చిన హామీలన్నీ ఎన్నికల కోడ్ ముగిసేలోపు అమలు చేయాలన్నారు. చేనేత మిత్ర కింద ప్రతిమగ్గంపై పనిచేసే కార్మికుడికి నెలకు రెండు వేల రూపాయలు నూలు రాయితీ రెండు నెలలు మాత్రమే ఇచ్చి నిలిపివేశారన్నారు. బీమా పథకంలో చేరాలంటే గరిష్ట వయో పరిమితి 75 ఏళ్లకు పెంచాలని, దీంతో కార్మికులు మృతి చెందితే ఆ కుటుంబానికి ఐదు లక్షల ఆర్థిక సాయం అందుతుందన్నారు. ప్రతి సంవత్సరం 500 కోట్ల రూపాయల ఉత్పత్తులకు ఆర్డర్‌లు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. హామీలు నెరవేర్చకపోతే బీజేపీ ఆధ్వర్యంలో దీక్షకు వెనుకాడమన్నారు.

పోతారంలో చోరీ

సారంగాపూర్, ఏప్రిల్ 9: మండలంలోని పోతారంలో తుంగూరు గ్రామానికి చెందిన ఉయ్యాల మల్లేష్ అనే వ్యక్తి ఆర్‌ఎంపీగా పనిచేస్తూ అక్కడే కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. తన స్వంత గ్రామంలో శుభకార్యం ఉండటంతో కుటుంబ సభ్యులతో కలిసి తుంగూరు వెళ్లాడు. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తలుపులు పగులగొట్టి బీరువాలో ఉన్న 9 గ్రాముల బంగారం, రెండు రింగులు, రూ.6 వేల నగదు ఎత్తుకెళ్లారు. మంగళవారం ఉదయం ఆర్‌ఎంపీ మల్లేష్ ఇంటికి వచ్చి చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు డాగ్ స్క్వాడ్‌తో చేరుకుని తనిఖీలు చేపట్టారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

గురుకుల పాఠశాలలో విద్యార్థులపై దాడి

● ఐదుగురికి గాయాలు
● తల్లిదండ్రుల ఆందోళన

రాయికల్, ఏప్రిల్ 9: రాయికల్ మండలం అల్లీపూర్ (సింగరావుపేట) గ్రామంలోని మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో సీనియర్ విద్యార్థులు జూనియర్లపై దాడి చేశారు. ఈ ఘటనలో ఐదుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. సోమవారం సాయంత్రం ఈ దాడి జరుగగా ఉగాది సెలవు రోజు కావడంతో తల్లిదండ్రులు పాఠశాలకు రావడంతో ఈ వ్యవహారం బయటపడింది. తమ పిల్లలపై దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలని బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు గురుకులం ఎదుట జగిత్యాల-రాయికల్ ప్రధాన రహదారిపై బైఠాయించారు. మంగళవారం ఉగాది కావడంతో ఒక ఉపాధ్యాయురాలికి పాఠశాల బాధ్యతలు అప్పజెప్పి ప్రిన్సిపాల్, ఇతర ఉపాధ్యాయులు సోమవారం సాయంత్రం వెళ్లిపోయారు. తొమ్మిది, ఏడో తరగతి విద్యార్థులకు లీడర్లుగా బాధ్యతలు అప్పజెప్పారు. వారు ఆరో తరగతి విద్యార్థులకు పనులు చెప్పడంతో వినకపోవడంతో వారిపై దాడి చేశారు. ఈ దాడిలో ఐదుగురు విద్యార్థులు గాయపడ్డారు. ఈ విషయం ఎవరికైనా చెబితే మళ్లీ కొడతామని సీనియర్లు బెదిరించారు. మంగళవారం పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులు విద్యార్థుల గాయాలను చూసి ఏమైందని అడిగే సరికి ఏడుస్తూ అన్ని విషయాలు చెప్పారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన


రాస్తారోకో చేస్తున్న తల్లిదండ్రులు

తల్లిదండ్రులు ఫిర్యాదు చేసేందుకు కార్యాలయానికి వెళ్లగా అక్కడ ప్రిన్సిపాల్ కనిపించలేదు. ఉపాధ్యాయుల తీరును నిరసిస్తూ బాధిత విద్యార్థులతో కలిసి తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయించారు. విషయం తెలుసుకున్న ప్రిన్సిపాల్ వెంకటరమణ గురుకులానికి వచ్చారు. రాయికల్ ఎస్సై అజయ్ తన సిబ్బందితో చేరుకుని తల్లిదండ్రులతో మాట్లాడి రాస్తారోకో విరమింపజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకటరమణ తల్లిదండ్రులతో మాట్లాడుతూ బుధవారం పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేస్తానని, దాడికి పాల్పడిన విద్యార్థులపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

కొనసాగుతున్న రెండవ విడత జేఈఈ మెయిన్స్

తిమ్మాపూర్, ఏప్రిల్9: రెండవ విడత జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినే షన్(జేఈఈ మెయిన్స్)మంగళవారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించగా కరీంనగర్ జిల్లా వ్యాప్తం గా మండలంలోని ఐయాన్ డిజిటల్ పరీక్ష కేంద్రంలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరిగిన మొదటి సెషన్‌లో 678 మంది విద్యార్థులకు మంది 598 మంది విద్యార్థులు హాజరు కాగా 80మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు, మధ్యాహ్నం 3 నుంచి 6గంటల వరకు జరిగిన రెండవ సెషన్‌లో 624 మంది విద్యార్థులకు 557 మంది హాజరుకాగా 67 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాలేదని ఎన్‌టిఏ సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ లలిత కుమారి తెలిపారు.


తిమ్మాపూర్ ఐయాన్ డిజిటల్ కేంద్రం వద్ద విద్యార్థులు

నేటి నుంచి ముంబై రైలు



కరీంనగర్ రూరల్, ఏప్రిల్9: మహారాష్ట్రలోని ముంబై, కరీంనగర్‌కు రైలును వారానికి ఒకరోజు నడిపించడానికి రైల్వే శాఖ నిర్ణయించిందని రైల్వేస్టేషన్ మేనేజర్ రవీందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని సెంట్రల్ రైల్వే ముంబైలోని సిఎస్‌ఎంటి (ఛత్రపతి శివాజి మహారాజ్ టెర్మినల్) నుంచి కరీంనగర్‌కు వీక్లీ ఎక్స్‌ప్రెస్ మంగళవారం ముంబైలో ప్రారంభమైంది. రైలు నెం.01067 ముంబై నుంచి కరీంనగర్‌కు, రైలు నెం.01068 కరీంనగర్ నుంచి ముంబైకు వెళ్తుందన్నారు. ముంబైలోని సిఎస్ఎంటి నుంచి ప్రతి మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటలకు బయలు దేరి బుధవారం ఉదయం 8.30 నిమిషాలకు కరీంనగర్ చేరుకుంటుంది. కరీంనగర్ నుంచి ప్రతి బుధవారం రాత్రి 7.05 గంటలకు బయలు దేరి గురువారం మధ్యాహ్నం 1.40 గంటలకు ముంబై చేరుకుంటుంది. కరీంనగర్ నుంచి ముంబైకి రైలును నడిపించడం పట్ల కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ హర్షం ప్రకటించారు.

గల్లంతైన విదార్థి మృతదేహం లభ్యం

హుజూరాబాద్‌రూరల్, ఏప్రిల్ 9: మండలంలోని కందుగుల గ్రామంలో సోమవారం మధ్యాహ్నం వ్యవసాయ బావిలో ఈతకు దిగి గల్లంతైన విద్యార్థి మృతదేహం మంగళవారం లభ్యమైంది. పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మాదం రవికి ఇద్దరు కుమారులు ఉన్నారు. వ్యవసాయం పనిచేస్తూ ఇద్దరు కుమారులను పోషిస్తున్నాడు. చిన్న కుమారుడు మాదం విజయ్‌కుమార్(21) హైద్రాబాద్‌లో బీటెక్ ఫైనలియర్ చదువుతున్నాడు. ఉగాది పండుగ కావడంతో సెలవు రోజు ఇంటికి వచ్చాడు. గ్రామంలోని తోటి స్నేహితులతో కలిసి గ్రామ శివారులోని వ్యవసాయ బావిలోకి ఈత కొట్టేందుకు దిగాడు. ఈ క్రమంలోనే నీటిలో విజయ్‌కుమార్ మునిగిపోవడంతో వెంటనే స్నేహితులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని గాలింపు చేపట్టారు. మోటార్ ద్వారా నీటిని తోడేసి గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాన్ని బయటికి తీయడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతుడు విజయ్‌కుమార్ అప్పుడప్పుడు స్పృహ కోల్పోయేవాడని, ఈ క్రమంలోనే ఈత కొడుతున్న సమయంలో స్పృహకోల్పోవడం మూలంగా మృతి చెంది ఉంటాడని తండ్రి పేర్కొంటున్నారు. మృతుడి తండ్రి మాదం రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.


విజయ్‌కుమార్(ఫైల్)

వృద్ధుడి ఆత్మహత్య

ఇల్లందకుంట, ఏప్రిల్ 9: మండలంలోని లక్ష్మాజిపల్లె గ్రామానికి చెందిన కొడూరి సమ్మయ్య (65) అనే వృద్ధుడు ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మృతుడి భార్య ఇటీవల మృతి చెందింది. కాగా భార్య మృతి చెందడంతో బెంగతో తాగుడుకు బానిసై మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన ఇరుగు పొరుగు వారు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని జమ్మికుంట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉండగా, వారు మందమర్రిలో ఉంటున్నారు. మృతుడి కుమారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

హైదరాబాద్‌లో వివాహిత ఆత్మహత్య - మల్యాలలో విషాదం

చందుర్తి, ఏప్రిల్ 9: హైదరాబాదులో ఓ వివాహిత ఉరివేసుకొని సోమవారం ఆత్మహత్యకు పాల్పడగా చందుర్తి మండలం మల్యాల గ్రామంలో పండగ పూట విషాదం నింపింది. గ్రామస్థుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన చింతం రాజేశం-భూమక్క దంపతుల కుమార్తె చింతం మాధురి (21) వివాహం తిమ్మాపూర్ మండలం ఎల్‌ఎండీకి చెందిన వేణుతో మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరు ప్రస్తుతం హైదరాబాదులో ఉంటున్నారు. మృతురాలికి సంవత్సరం పాప ఉంది. ఆత్మహత్య కారణాలు తెలియరాలేదు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

పెద్దపల్లి రూరల్ , ఏప్రిల్ 9: మండలంలోని భోజన్నపేట గ్రామానికి చెందిన కల్వల ప్రమోద్‌కుమార్ (23) చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ప్రమోద్ కుమార్ ఏప్రిల్ 6న రాత్రి సమయంలో ఇంటికి రాగా అతని తండ్రి తిరుపతి ఎందుకు ఆలస్యంగా వచ్చావని మందలించాడు. దీంతో మనస్థాపం చెందిన ప్రమోద్‌కుమార్ ఏప్రిల్ 7న ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు పెద్దపల్లికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్, అక్కడి నుంచి హైదరాబాద్ తరలించగా మంగళవారం ఉదయం చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుని తండ్రి కల్వల తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్‌రావు తెలిపారు.

పాస్‌పోర్టు లేక.. ఇంటికి రాలేక..

● గల్ఫ్‌లో బల్వంతాపూర్ వాసి ఇబ్బందులు

మల్యాల, ఏప్రిల్ 9: ఉపాధి కోసం దుబాయి వెళితే ఏజంట్ మోసంతో ఓ యువకుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. ఇందుకు సంబంధించి సోషల్ మీడియాలో యువకుడు పోస్ట్ చేసిన వీడియో వైరల్‌గా మారింది. ఆ వీడియోలోని వివరాలు ఇలా ఉన్నాయి. మల్యాల మండలం బల్వంతాపూర్‌కు చెందిన శ్రీనివాస్‌గౌడ్ అనే యువకుడిని గత ఏడాది క్రితం సాగర్ అనే ఏజంట్ దుబాయి పంపించాడు. అక్కడకు వెళ్లాక శ్రీనివాస్‌గౌడ్ పాస్‌పోర్టు ఇతర పత్రాలను పాకిస్తాన్‌కు చెందిన కొందరికి అప్పగించారని వాపోయాడు. అంతే కాకుండా నిత్యం తనను వాహనాల్లో తిప్పుతూ తనకు తెలియని పత్రాలపై సంతకాలు చేయిస్తున్నారని తనకు అక్కడి భాష రాక. కనీసం సెల్‌ఫోన్ సౌకర్యం లేక ఇతరులకు చెప్పుకోలేక నరకయాతన అనుభవిస్తున్నానని పేర్కొన్నాడు. తనను ఇంటికి పంపించాలని కోరితే కేసులు పెడుతామని బెదిరిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. తనను ఇండియాకు రప్పించే ప్రయత్నాలు చేయాలని వీడియోలో వేడుకున్నాడు. ఇటీవల కొందరు వ్యక్తులు పలువురిని గల్ఫ్ తీసుకెళ్లి క్రెడిట్‌కార్డుతో, పాసుపోర్టు, బ్యాంకు ఖాతాలతో రుణాలు ఇప్పించడం జరుగుతుండగా శ్రీనివాస్‌గౌడ్ పాసుపోర్టుతో ఇతర వ్యక్తులు రుణాలు తీసుకోవడంతోనే ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. పాసుపోర్టు కోసం ఇబ్బందులు పడుతూ దుబాయిలోని తెలుగువారిని, పలువురు సామాజిక కార్యకర్తలను తనను స్వదేశానికి పంపించడానికి కృషి చేయాలని శ్రీనివాస్ వేడుకుంటున్నాడు. కాగా అతన్ని స్వదేశానికి తెప్పించే ప్రయత్నాలను ఇక్కడ యువకుడి కుటుంబసభ్యులు మొదలుపెట్టారు.


శ్రీనివాస్‌గౌడ్

ఘనంగా కాత్యాయనీ కల్యాణ వ్రతం

మెట్‌పల్లి, ఏప్రిల్, 9: పట్టణంలోని బంగారు పెద్దమ్మ ఆలయంలో కాత్యాయనీ కల్యాణ వ్రతాన్ని నిర్వాహకులు ఘనంగా జరిపించారు. మంగళవారం ఉగాది పర్వదినం పురస్కరించుకుని ఆలయంలో బంగారు తల్లి అమ్మవారికి, శ్రీవల్లిదేవి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాలు, లక్ష్మీదేవి పూజలు తదితర కార్యక్రమాలను ఆలయ పురోహితుడు మదన్‌శర్మ జరిపారు. అనంతరం ఉత్సవ మూర్తులతో భక్తులు పెద్దమ్మ ఆలయం చుట్టు ప్రదక్షనలు చేసి ఆయలంలో ఏర్పాటు చేయగా ఐశ్వర్య సిద్ధి, సకల కార్యసిద్ధి కోసం అపారమైన ధనలక్ష్మీ అమ్మవారికి పుష్పార్చనలతో అభిషేకాలు, పూజలు తదితర కార్యక్రమాలతో పాటు కుంకుమ పూజలు జరిపించారు. భక్తులచే కుజ దోష నివారణ కోసం సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం భక్తులు ఆలయం సమీపంలోని గోశాలలో గోమాలతలకు మహిళలు, భక్తులు ఆహారం అందించి మొక్కులు చెల్లించుకున్నారు.


పెద్దమ్మ ఆలయంలో భక్తులు

పద్మనాయక కల్యాణ మండపంలో వసంత నవరాత్రి ఉత్సవాలు



ప్రవచనం చేస్తున్న త్రిదండి శ్రీమన్నారాయణ చినజీయరుస్వామి

కరీంనగర్ కల్చరల్, ఏప్రిల్ 9: జిల్లా జెట్, వికాస తరంగిణి ఆధ్వర్యంలో శ్రీక్రోధి నామ నూతన సంవత్సరం ఉగాది పర్వదిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో వసంత నవరాత్రి ఉత్సవాలను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్‌స్వామి హాజరై ప్రవచనం చేశారు. ఉదయం స్వామీజీ ప్రవచనం, హవనం, తీర్థగోష్ఠి, అన్న ప్రసాద వితరణ, సాయంత్రం విష్ణుసహస్రనామ పారాయణం, స్వామీజీ ప్రవచనం జరిగింది. ఉదయం నల్లాన్‌చక్రవర్తుల కృష్ణమాచార్యులు పంచాంగ పఠనం చేశారు. బుధవారం ఉదయం 10గంటల నుంచి శ్రీరామ పాదుకారాధన, 14న ఉదయం 10గంటల నుంచి సమాశ్రయణములు (మంత్రోపదేశం), 17న ఉదయం 10 గంటల నుంచి శ్రీసీతారామ కల్యాణం, శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం జరుగనున్నాయి.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గణేశ్‌నగర్, ఏప్రిల్ 9: నగరంలో చెట్ల కొమ్మల తొలగింపులో భాగంగా బుధవారం ఉదయం 8:30 గంటల నుంచి 11:30 గంటల వరకు వివిధ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు టౌన్ వన్ ఏడీఈ సాయినేని నరేందర్ తెలిపారు. భగత్ నగర్, భగత్‌నగర్ శివాలయం ప్రాంతం, పెద్దమ్మ గుడి ప్రాంతం, వెంకటేశ్వర కాలనీ, విఘ్నేశ్వర కాలనీ, ఫకీర్‌వాడ, ఎర్రగుట్ట కాలనీ, వాసుదేవకాలనీ, ఎన్టీవోస్ కాలనీలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

కరీంనగర్ టౌన్, ఏప్రిల్9: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు పీఆర్‌టీయు తెలంగాణ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు గోనే శ్రీనివాస్ తెలిపారు. పీఆర్‌టీయు తెలంగాణ ఉపాధ్యాయ సంఘం ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గోనే శ్రీనివాస్ యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2011 సంవత్సరం ఏప్రిల్9న ఉపాధ్యాయ లోకానికి ఎన్నో జీవోలు సాధించిపెట్టిన పాతూరి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో హర్షవర్ధన్‌రెడ్డి రాష్ట్ర అధ్యక్షుడిగా ఈ సంఘం ఆవిర్భవించిందని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషిచేస్తూ 13 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం హర్షణీయమని అన్నారు. సీపీఎస్ రద్దు, కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయడం, పండిత, పీఈటీ సమస్యలు, ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులకు టెట్ మినహాయింపు వంటి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నామని చెప్పారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పాతూరి రాజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కేతిరి తిరుపతిరెడ్డి, నాయకులు చొల్లేటి శ్రీనివాస్, పులిపాక కిషన్, మ్యాడారం హరికృష్ణ, నరుకుల్ల శ్రీధర్, చొల్లూరి రామకృష్ణ, అనిల్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ వర్కర్స్ టోకెన్ సమ్మె విరమణ

భగత్‌నగర్, ఏప్రిల్ 9: తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో బుధవారం చేపట్టనున్న టోకెన్ సమ్మెను విరమిస్తున్నట్లు యూనియన్ నాయకులు ప్రకటించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ మంగళవారం అధికారులతో జరిపిన చర్చలు సఫలమయ్యాయన్నారు. మున్సిపల్ వర్కర్స్ డిమాండ్లను అధికారులు పరిష్కరించారని, బుధవారం నిర్వహించ తలపెట్టిన సమ్మెకు వెళ్లవద్దని నిర్ణయించామన్నారు. ఈ విషయాన్ని గమనించి విధులకు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో జనగాం రాజమల్లు, కంపెల్లి పోచయ్య, దాసరి రాజమల్లయ్య, కవ్వంపెల్లి రవి, తిరుపతి పాల్గొన్నారు.

డీసీసీ కార్యదర్శిగా భూమయ్య

కరీంనగర్ అర్బన్, ఏప్రిల్ 9: కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శిగా మాజీ కార్పొరేటర్ పడిశెట్టి భూమయ్య నియామకమయ్యాడు. ఈ మేరకు డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. నియామక పత్రాన్ని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్ మంగళవారం పడిశెట్టి భూమయ్యకు అందజేశారు. తనపై నమ్మకంతో పదవి బాధ్యతలను అప్పగించిన మంత్రి పొన్నం ప్రభాకర్, డీసీసీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణకు భూమయ్య కృతజ్ఞతలు తెలిపారు.

చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్

సుభాష్‌నగర్, ఏప్రిల్ 9: తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎలిగేటి శ్రీనివాస్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ఫూలే జయంతిని ఘనంగా నిర్వహించాలి

● బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్

గణేశ్‌నగర్, ఏప్రిల్ 9: బీసీల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబాఫూలే 198వ జయంతిని జిల్లావ్యాప్తంగా బీసీ కుల సంఘాలతో కలిసి ఘనంగా నిర్వహిస్తామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ పాత్రికేయ సమావేశంలో పేర్కొన్నారు. మంగళవారం భాగ్యనగర్ లోని బిసి సంక్షేమ సంఘ కార్యాలయంలో మాట్లాడుతూ ప్రతి ఏటాఫూలే ఉత్సవాలను ప్రభుత్వమే నిర్వహించేదని, పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రభుత్వ పెద్దలు కాకుండా ఈసారి అధికారులు మాత్రమే నిర్వహిస్తున్నారని అన్నారు.136 బీసీ కులాలు, ఎస్సీ ఎస్టీ, మైనార్టీ అగ్రకులాలను కలుపుకొని పెద్దఎత్తున నిర్వహిస్తామని అన్నారు. దేశంలో 70 కోట్ల బీసీల ఐకాన్ ఫూలే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు ఎకరాల్లో ఫూలే స్మృతివనం ఏర్పాటు చేసి 200 అడుగుల ఫూలే విగ్రహం ఏర్పాటు చేస్తేనే బీసీలను గౌరవించినట్లని అన్నారు. గత 10 ఏళ్ల కాలంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఫూలే జయంతిని నామమాత్రంగా నిర్వహించారని, కనీసం విగ్రహం ఏర్పాటు చేయలేదని, మాజీ సీఎం కేసీఆర్ ఎన్నడూ ఫూలే చిత్రపటానికి పూల దండ కూడా వేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల జయంతి చేయాలంటే భవనం లేదని, ముకరంపురలోని జ్యోతిబాఫూలే మైదానంలో జ్యోతిబాఫూలే, సావిత్రిబాయి ఫూలే విగ్రహాలు ఏర్పాటు చేయాలని ఎన్నోసార్లు పత్రికల ద్వారా, అప్పటి మంత్రివర్యులు గంగుల కమలాకర్, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ స్పందించి బీసీ భవనం, జ్యోతిబాఫూలే మైదానంలో విగ్రహాల ఏర్పాటు చేయాలని పత్రిక ద్వారా విన్నవించుకుంటున్నామని తెలిపారు. మహనీయులకు నగరంలో విగ్రహాలు జిల్లాలకు పేర్లు, ఫ్లై ఓవర్లకు పేర్లు పెట్టారని, ప్రస్తుతం నిర్మిస్తున్న కలెక్టరేట్‌కు ఫూలే పేరు పెట్టి విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోకి రాగానే ప్రగతి భవనకు ఫూలే పేరును పెట్టడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ



చీరలు అందచేస్తున్న చకిలం స్వప్న

సుభాష్‌నగర్, ఏప్రిల్ 9: మేముసైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు నిర్వహించారు. కూలీ పనులు చేసుకునే వారు, గుడిసెల్లో నివసించే వారికి చీరలు, వారి పిల్లలకు కొత్త బట్టలు అందచేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పేదల మధ్య ఉగాది సంబరాలు నిర్వహించామన్నారు. అందరికి కొత్త బట్టలతోపాటు పులిహోర, బక్షాలు తయారు చేసి పంపిణీ చేశామని తెలిపారు. చకిలం శ్రీనివాస్, రూప, అను రూప్ పాల్గొన్నారు.

ఆశ్రమంలో పండ్లు, పాలు పంపిణీ

కరీంనగర్‌రూరల్, ఏప్రిల్ 9: మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం రేకుర్తిలోని వృద్ధుల ఆశ్రమంలో పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సంస్థ నార్త్ జోన్ అధ్యక్షుడు ఆకుల చందు, జిల్లా అధ్యక్షుడు అండెం ప్రభాకర్‌రెడ్డి, మొగిలి సతీష్, సెక్రటరీ ఎగ్గడి శ్రీనివాస్, మన్నె శ్యాంకుమార్, మిల్కూరి తిరుపతిరెడ్డి, వాసాలసురేష్, కలకొండ ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు



ఎల్‌ఎండీలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



పంచాంగ శ్రవణం చేస్తున్న పురాణం మహేశ్వర శర్మ



డీసీసీ కార్యాలయంలో ఉగాది వేడుకల్లో పాల్గొన్న నాయకులు

కరీంనగర్ కల్చరల్, ఏప్రిల్ 9: భగత్‌నగర్ టీఎన్‌జీవో అపార్ట్‌మెంట్‌లో మంగళవారం పంచాంగ పఠనం జరిగింది. కార్యక్రమంలో టీఎన్‌జీవో శాంతినివాస్ అధ్యక్షుడు కాళీచరణ్‌గౌడ్, సత్యనారాయణ, టీఎన్ జీవో రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు మారం జగదీశ్వర్, దారం శ్రీనివాస రెడ్డితో పాటు కిరణ్‌కుమార్, లక్ష్మీనరసింహారావు, రమేశ్, సురేశ్, శ్రీనివాస్, శ్యామసుందరరావు పాల్గొన్నారు.

●నగరంలోని వీరబ్రహ్మేంద్ర అనాథ వృద్ధాశ్రమంలో మంగళవారం ఉగాది సందర్భంగా అమ్ము స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు, బీజేపి మహిళామోర్చా నాయకురాలు డాక్టర్ పి.సుజాత ఆధ్వర్యంలో వృద్ధులకు ఉగాది పచ్చడి, భక్ష్యాలను వితరణ చేశారు. కార్యక్రమంలో నాయకులు తాళ్లపల్లి హరికుమార్‌గౌడ్, అనిల్‌కుమార్, సునీత, అరుణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

●హెలీప్యాడ్‌గ్రౌండ్ ప్రక్కన గల ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన పంచాంగ శ్రవణంలో మేయర్ సునీల్‌రావు పాల్గొన్నారు. వసంత నవరాత్రి ఉత్సవాలో భాగంగా మేయర్ చేతుల మీదుగా సీతారామ, లక్ష్మణ, అంజనేయ స్వామి ఉత్సవ మూర్తులను ఆలయానికి తీసుకువచ్చారు.

●జిల్లా జెట్, వికాస తరంగిణి ఆధ్వర్యంలో పద్మనాయక కల్యాణ మండపంలో జరుగుతున్న వసంత నవరాత్రి ఉత్సవాల్లో మంగళవారం శ్రీవైష్ణవ సేవా సంఘంచే ముద్రించిన పంచాగాన్ని త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్‌స్వామి ఆవిష్కరించారు. అనంతరం పంచాంగాలను వితరణ చేశారు. కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పీచర కృష్ణమాచార్యులు, గోవర్ధనగిరి శశికిరణ్ ఆచార్యులతో పాటు జ్యోతిష పండితుడు కాందూరి వేంకటేశ్వర్లు, వికాస తరంగిణి అధ్యక్షుడు కె గౌతమరావు, వేదభవనం ప్రిన్సిపాల్ డాక్టర్ వరప్రసాదాచార్యులు పాల్గొన్నారు.

●**కరీంనగర్ అర్బన్:** శ్రీక్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని డీసీసీ కార్యాలయంలో పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మొదట పురోహితులు సాంబశివశర్మ పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమక్షంలో పంచాంగం చదివి వినిపించారు. జనులందరూ ఈ కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్, టీపీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులుగౌడ్, నాయకులు ఆకారపు భాస్కర్‌రెడ్డి, మల్లికార్జున రాజేందర్, పడిశెట్టి భూమయ్య, మడుపు మోహన్ పాల్గొన్నారు.

●నగర కాంగ్రెస్ కార్యాలయంలో నగరశాఖ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఉగాది పర్వదినంను పురష్కరించుకుని రామకృష్ణ శర్మచేత పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఉగాది పచ్చడితో పాటు భక్షాలు అందజేశారు.

● **కరీంనగర్‌రూరల్:** జీవన తాత్వికతను బోధించేదే ఉగాధి పంచాంగ శ్రవణమని నగునూరు శ్రీ దుర్గాభవాని దేవాలయం ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వరశర్మ అన్నారు. మంగళవారం దేవాలయంలో ఉగాది పండుగను పురస్కరించుకుని పంచాంగ శ్రవణం చేశారు. మనిషి మనుగడకు సరైన మార్గాన్ని పంచాంగం తెలుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మణ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

●**హుజూరాబాద్:** శ్రీక్రోధి నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని డివిజన్‌లోని ప్రజలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణ ప్రజలు ఉగాదిని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. నూతన వస్త్రాలు ధరించి దేవాలయాలకు వెళ్లి పూజలు చేశారు. షడ్రుచులతో కూడుకున్న పచ్చడి, బక్ష్యాలతో విందు ఆరగించారు. హుజూరాబాద్ క్లబ్, వాసవి కన్యకాపరమేశ్వరి, శివాలయం, రామాలయాలల్లో అర్చకులు రాంపల్లి రామకృష్ణశర్మ పంచాంగ శ్రవణం ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మికాంతారావు, మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్, శివనాథుని వేణు, వీరసేనారెడ్డి, చొల్లేటి కిషన్‌రెడ్డి, ఎర్రం నారాయణరెడ్డి, శ్రీరాంరెడ్డి, వర్ధినేని రవీందర్ రావు, మేరుగు వీరారెడ్డి, పల్కల శ్రీనివాస్‌రెడ్డి, పుల్లూరి ప్రభాకర్‌రావు, ముచ్చ నారాయణరెడ్డి, కల్లెపు మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

●**శంకరపట్నం:** మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగట్టు శ్రీమత్స్యగిరీంద్రస్వామి, కేశవపట్నం, ముత్తారం, కన్నాపూర్ రామాలయాల్లోతో పాటు వివిధ గ్రామాల్లోని దేవాలయాల్లో అర్చకులు పంచాంగ శ్రవణం ప్రజలకు వినిపించారు.

●**జమ్మికుంట:** జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉగాది వేడుకలను మంగళవారం ఘణంగా నిర్వహించారు. పండగ సందర్భంగా ఇళ్లు అన్ని పచ్చని మామిడి ఆకుల తోరణాలతో కళకళలాడాయి. భక్తుల తాకిడితో ఆలయాలు కిటకిటలాడాయి. పలు చోట్ల వేద పండితులు పంచాంగ శ్రవణం జరిపారు.

●**సైదాపూర్:** సైదాపూర్ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల వద్ద పండితులు పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. ఇంటింటికి ఆరు రుచులతో పచ్చడి చేసీ సేవించారు. లస్మన్నపల్లి, ఎలబోతారం, జాగీర్‌పల్లి గ్రామాలతో పాటు పలు గ్రామాలలో ఉగాది పర్వదినాన్ని పురష్కరించుకొని పోచమ్మతల్లికి బోనాలు సమర్పించారు.

●**మానకొండూర్:** మండలంలోని వివిధ గ్రామాలలో మంగళవారం శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. పిల్లా పాప, గొడ్డు గోదా సల్లంగా ఉండాలని భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. గ్రామాల్లోని ప్రధాన ఆలయాల్లో గ్రామస్తుల సమక్షంలో వేదపండితులు పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. తెలుగు నూతన సంవత్సర వేడుకలను పురష్కరించుకొని గ్రామీణ ప్రాంతాల్లోని వాకిల్లలో మహిళలు వివిధ రకాల ముగ్గులను వేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

●**రామడుగు:** మండలంలోని పలు గ్రామాలలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. గ్రామాలలోని దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాల వద్ద వేధపండితులు పంచాంగ శ్రవణం వినిపించారు. ఈ సందర్భంగా ఈ ఏడు వచ్చే లాభ నష్టాలపై బేరీజు వేసుకొని ప్రజలు అక్కడి నుంచి వెల్లిపోయారు.

●**తిమ్మాపూర్:** మండల వ్యాప్తంగా మంగళవారం తెలుగు సంవత్సరం ఉగాది వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. భక్తులు ఆలయాల్లో నిర్వహించిన పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. మండలంలోని ఎల్‌ఎండీ కాలనీలో గల క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేదపండితులు పంచాంగ శ్రవణం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలకు శుభం కలగాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

●**గంగాధర:** మండలంలో తెలుగు నూతన సంవత్సరం ఉగాది వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో దేవాలయాల్లో ఉదయం నుండే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారులు ఉగాది పంచాంగాన్ని చదివి వినిపించారు. లక్ష్మిదేవిపల్లి, గంగాధర, నాగిరెడ్డిపూర్ గ్రామాల్లో దేవాలయం చుట్టు ఆనవాయితీగా వస్తున్న ఎండ్ల బండ్ల తిరుగుడు ఉత్సాహకంగా, భక్తితో సాగింది. ఆలయాల్లో ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.

●**వీణవంక:** మండలంలోని గ్రామల్లో ఉగాది క్రోధినామ సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామల్లోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు. పండితులు నూతన పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఉగాది పచ్చడితో పాటు పిండి వంటలు ప్రత్యేకంగా చేశారు. కార్యక్రమంలో భక్తులు, పండితులు ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

●**చిగురుమామిడి:** చిగురుమామిడి మండలంలోని అన్ని గ్రామాల్లో ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రధాన దేవాలయాల్లో పంచాంగ శ్రవణాలు నిర్వహించారు. అన్ని వర్గల ప్రజలకు ఉగాది పచ్చడిని దేవాలయాల ముందు పంపిణీ చేశారు. ప్రజలు ఒకరికొకరు ఉగాది శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు. ఉల్లంపల్లిలో గ్రామ దళితులు పోచమ్మ బోనాలు చేశారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు జేరిపోతులు శ్రీనివాస్, కోల జీవన్, సురేష్, అనందం, మధు, అలువాల వెంకటస్వామి, యాదగిరి, గణేశ్, అజయ్, కోల శ్రీనివాస్, కోల ప్రభాకర్, సుధాకర్, బాబు, వినీత్, ప్రశాంత్, రాజు, చంద్రమెహన్, అంజి తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్‌లో పంచాంగ శ్రవణం



శంకరపట్నంలో పంచాంగ శ్రవణం



మామిడాలపల్లి వేంకటేశ్వర ఆలయంలో పంచాంగ శ్రవణం

ఘనంగా ఎన్‌ఎస్‌యూఐ వ్యవస్థాపక దినోత్సవం

కరీంనగర్ అర్బన్, ఏప్రిల్ 9: ఎన్‌ఎస్‌యూఐ వ్యవస్థాపక దినోత్సవం ను డీసీసీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మునిగంటి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్‌లు కేక్‌కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. కేక్‌ను ఎన్‌ఎస్‌యూఐ కార్యకర్తల కు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాకులు మాట్లాడుతూ ఈ సమాజంలో ఎంతో ప్రాముఖ్యత, ప్రాధాన్యత కలిగిన విద్యార్థి రాజకీయ రంగ ప్రవేశానికి ఎన్‌ఎస్‌యూఐ వేదిక లాంటిదని, ఈ వేదిక ద్వారా రాజకీయాలలో రాణించిన ఎంతోమంది నేతలు నేడు అత్యున్నతమైన స్థానాల్లో ఉన్నారని అన్నారు. జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఎన్‌ఎస్‌యూఐ ద్వారా రాజకీయ అరంగేట్రం చేసి రాష్ట్ర ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షునిగా ఎదిగి పార్టీకి అందించిన సేవలను గుర్తిం చిన అధిష్టానం పార్లమెంట్ సభ్యునిగా, ఎంపీల ఫోరం కన్వీనర్‌గా నియ మించిందని గుర్తు చేశారు. నేడు రాష్ట్ర మంత్రిగా అవకాశం కల్పించారని, కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న విధేయులుగా పనిచేసిన వారు మంచి భవిష్యత్తు కలిగిన నేతలుగా గుర్తింపు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులుగౌడ్, మాజీ కార్పొరేటర్లు మల్లికార్జున రాజేందర్, పడిశెట్టి భూమ య్య, నాయకులు మడుపు మోహన్, మునిగంటి అనిల్, బాల బద్రి శంకర్, పెంచాల లక్ష్మణరావు, వీర దేవేందర్ పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అనిల్

నేతన్నల సమస్యలను పరిష్కరించాలి

హుజూరాబాద్‌రూరల్, ఏప్రిల్ 9: రాష్ట్రంలో నేతన్నలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీజేపీ మండలాధ్యక్షుడు రాముల కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం నేతన్నల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో నేతన్న దీక్షను వాయిదా వేస్తున్నట్లు తెలిపారు.

విజిలెన్స్ డీజీపీ రాజీవ్ రతన్ మృతికి జేడీఎస్ సంతాపం

హుజూరాబాద్, ఏప్రిల్ 9: రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో డీజీపీగా పనిచేస్తున్న రాజీవ్‌రతన్ గుండెపోటుతో మృతిచెందడం పట్ల జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు మంగళవారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. కరీంనగర్ ఎస్పీగా పని చేసినప్పుడు మంచి పేరు తెచ్చుకున్నారన్నారు.

నేతన్న దీక్షకు దిగివచ్చిన ప్రభుత్వం

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

భగత్‌నగర్, ఏప్రిల్ 9: కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ నేతన్నల కోసం దీక్ష చేపట్టనున్నట్లు తెలుపడంతో ప్రభుత్వం దిగివచ్చిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. బండి సంజయ్ పోరాట ఫలితంగానే నేతన్నల డిమాండ్లకు ప్రభుత్వం అంగీకారం తెలిపిందన్నారు. నేత కార్మికుల సమస్యలు పరిష్కరించి కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. నేత కార్మికుల డిమాండ్లకు ప్రభుత్వం అంగీకారం తెలిపినందున బండి సంజయ్ నిర్వహించతలపెట్టిన దీక్షా కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నారన్నారు. వస్త్ర పరిశ్రమ సంక్షోభ నివారణకు వారి అభ్యున్నతి అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తే నేతన్నలకు అండగాఉంటామన్నారు. అవసరమైన దీక్షచేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

● ఆరు గ్యారెంటీల వలె మోసం చేస్తే సహించేది లేదు

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల వలె నేతన్నలను మోసం చేస్తే సహించేది లేదని బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌కుమార్ అన్నారు. బండిసంజయ్ పోరాట ఫలితంగానే నేతన్నల డిమాండ్లకు ప్రభుత్వం తలొగ్గిందన్నారు. పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు.

మున్నూరుకాపు యువగర్జన పోస్టర్ ఆవిష్కరణ

జమ్మికుంట రూరల్, ఏప్రిల్ 9: జమ్మికుంట పట్టణంలో మున్నూరుకాపు యువ గర్జన పోస్టర్‌ను మున్నూరుకాపు సంక్షేమ సంఘం నాయకులు ఏబూషి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి పొనగంటి మల్లయ్య మాట్లాడుతూ ఐదు వేల కోట్లతో మున్నూరుకాపు ఆర్థిక కార్పొరేషన్ ప్రకటించాలన్నారు. ఈ నెల 14న కరీంనగర్‌లోని వి కన్వెన్షన్ హాల్‌లో ఉధయం 10గంటలకు మున్నూరుకాపు యువగర్జన సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హుజూరాబాద్ నియోజక వర్గం నుంచి మున్నూరుకాపు యువత పెద్ద ఎత్తున తరలి వచ్చి యువగర్జన సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్లు పొనగంటి రామ్మూర్తి, పొనగంటి సారంగం, మేడిపల్లి రవీందర్, సాయిని రవి, ఆకుల రాజేందర్, కొలకాని రాజేందర్, పంతాటి రవీందర్, నారాయణ, సతీష్, శ్రీధర్, ప్రభాకర్, వెంకన్న, కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మున్నూరుకాపు సంఘం నాయకులు

అనాథ శరణాలయంలో ఉగాది వేడుకలు



పిల్లలకు భక్షాలు పంపిణీ చేస్తున్న యోగ సాధకులు

జమ్మికుంట, ఏప్రిల్ 9: జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో గల స్పందన అనాథ శరణాలయం పిల్లలకు నిత్య యోగ సాధన సెంటర్ సాధకుల ఆధ్వర్యంలో ఉగాది పర్వదినం సందర్భంగా భక్షాలు, స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యోగ సాధకులు మాట్లాడుతూ ఉగాధి పండుగను అనాథ శరణాలయంలోని పిల్లల మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పిల్లలు భక్షాలను ఎంతో ఇష్టంగా తిన్నారని, వారికి తమ వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకుని సమాజంలో గొప్ప వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యోగ సాధకులు, స్పందన ఆనాధ శరణాలయం నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

హుజూరాబాద్, ఏప్రిల్ 9: హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దళిత బహుజన నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతోత్సవ కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. ఈ నెల 14న జరిగే అంబేద్కర్ జయంతోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బండ శ్రీనివాస్, ఖాలీద్ హుస్సేన్, ఇల్లందుల సమ్మయ్య, ఉప్పు శ్రీనివాస్, చందుపట్ల జనార్ధన్, సొల్లు బాబు, రత్నం, రాజకుమార్, జమదగ్ని, గోపాల్‌రావు, లక్ష్మణమూర్తి, శేఖర్, బిక్షపతి, సతీష్, ఓదెలు, భువనచంద్ర, వసంత్, కరిమ్మ,ప్రభాకర్, సమ్మయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బండి సంజయ్ దీక్ష వాయిదా

వేములవాడ ఏప్రిల్ 9 : నేత కార్మికులను ఆదుకోవాలని కోరుతూ కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు, బీజేపీ జాతీయ కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ చేపట్టిన నేతన్నకు భరోసా దీక్ష వాయిదా వేసినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ తెలిపారు. నేతన్నల డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం అంగీకరించిన నేపథ్యంలో దీక్ష వాయిదా వేశామని మంగళవారం తెలిపారు.